కాలు ఆగినప్పుడూ, కొరడలుపు మళ్లీ వేసినప్పుడూ స్పష్టంగా వినపడ్డాయి.

"గుడ్ నైట్ శశీ" అది నా శోభ గొంతు.

"గుడ్ నైట్... రేపు సాయంత్రం నాలుగంటలకల్లా క్లోక్ రూమ్‌కి రావాలి. గ్లాడిస్, సుందరీ నాలుగున్నరకొస్తామన్నారు" అంది శశి.

"అల్రైట్... అల్రైట్, ఇంకా వీలయితే పెందరాళే వచ్చేస్తాను. నువ్వు మాత్రం ఆలస్యంగా రాకు. రెండు 'స్ప్రింగ్ [illegible]' [illegible]."

"అలాగే శోభా... చీరియో"

"చీరియో"

మేడమీద నాన్నగారి గది ఉండగా పేపరు చదువుతుంటూ నేనూ, నాన్నగారి పక్క కుర్చీమీద అమ్మా కూర్చున్నాం. అంతవరకూ శోభ చెప్పిన విషయం మీద సింహావలోకనం చేసింది నా ఆత్మ.


## శ్రీ బి. వి. రమణారావు

నేనూ నాన్నగారూ మాత్రం యథాప్రకారము మౌనం వహించాం. మేడ మెట్లమీద శోభ చెప్పుల చప్పుడూ, కూనిరాగం వినబడుతున్నాయి.

[illegible] సేరుకు తగిలించే ప్రయత్నంలో [illegible] కూని రాగం మానేసింది. గదిలో ప్రవేశిస్తూనే "ఏమిటి అంతా చింతాక్రాంతులై కూర్చున్నారు!" అంటూ తనూ కుర్చీ లాక్కుని కూర్చుంది. నేను [illegible] చెప్పడం [illegible] దించలేదు. నాన్నగారు కూడా పుస్తకం మూసినట్టు కనబడదు. నేనడుకున్నట్టు అమ్మ అనుకుంది.

అ:- ఏమే అమ్మాయీ రాత్రి తొమ్మిది గంటలదాకా [illegible] ఉంటున్నావు... నాకు తెలియాలనుకుంటాను!

శో:- తెలియాలనుకుంటే, తెలుసుండే అడిగావు.



విశ్రాంతవ్యక్తి

(బ్రిటిష్ శిల్పి హెన్రీ మూర్ చేసిన శిల్పం. కేవలం అనుకరణకు వ్యతిరేకి హెన్రీ మూర్ అధునాతన శిల్పులలో సాటిలేనివాడని కొందరు విమర్శకుల అభిప్రాయం.)

అ :- పెళ్ళికాని పిల్లని. చీకటి పడే లోగా ఇంటికి రమ్మని నీకు ఎన్నిసార్లు చెప్పాలి?

శో :- పెళ్ళయినపిల్లకయితే ఆ నిర్బంధం లేదా ఏమిటే!

అ :- అదుగో ఆ డొంకతిరుగుడుసమాధానాలే కూడదంట.

శో : నువ్వేసిన ప్రశ్న డొంకతిరుగుడు ప్రశ్న కాదూ? 'ఇంత ఆలస్యం ఎందుకయిందో' అని అడుగుతే... 'టెన్నిస్ ఆడుతున్న తర్వాత నేనూ శశి కలిసి బీచ్ కి షికారెళ్ళాం. అందుచేత ఆలస్యమైంది' అని చెప్పేదాన్ని.

అ :- బీచ్ షికార్లూ, కాలేజీ మీటింగులూ, క్లబ్బు డిన్నర్లూ, సినిమాలూ ...

శో : బర్త్ డే పార్టీలు, కాలేజి డ్రామా రిహార్సల్సు. మ్యూజికల్ ప్రాక్టీసులూ... ఏదో ఒకటి రోజూ ఇంటికి పెందరాళే రావటానికి అడ్డంవస్తూ నేవుంటా యంటావు... అవునా అమ్మా?

అమ్మ అసహాయస్థితి చూస్తే నాకే జాలేసింది. అసలు శోభతో పోల్చిన పేచీయే అది. తన హాస్యరసం, తెలివితేటలూ ప్రదర్శించాలనే చూస్తూవుంటుంది కాని ఎదుటివాళ్ళ హృదయం అర్థం చేసుకోటానికి ప్రయత్నించదు. కాని ఇవ్వాళ అమ్మ శోభ పెళ్ళివిషయం అటో ఇటో తేల్చెయ్యాలన్న పట్టుదలతో వుంది. అసలు అమ్మకూడా ఓపట్టాన్ని లొంగే మనిషి కాదు.

అ :- అయితే రేపొద్దున పెళ్ళయితే రాత్రి తొమ్మిది గంటలకి క్లబ్బునుంచి ఇంటికొస్తే ఇంట్లో వంటెవరు చేసి పెడతారూ?

శో :- ఓస్ ...... పెళ్ళయినప్పటి మాట కదా... అప్పుడే ఆలోచించుకోవచ్చు.

అ :- ఇంకా ఎప్పుడో అనుకుంటున్నావేమో. ముహూర్తం నిశ్చయించి రేపు మాఘమాసంలో చేసెయ్యడమే

శో :- నువ్వు మా పెళ్ళోయే పెళ్ళికొడుక్కి ఓ పెళ్ళికూతుర్ని కూడా చూస్తు. చేసేద్దాం.

అ :- ఏమిటే నీ ఉద్దేశం! ఇంకో యేడాదిలో నీ కిరవైయేళ్ళొస్తున్నాయి ఇంకా నలభయ్యోయేట పెళ్ళాడుతావా?

శో :- నువ్వన్న యిరవైయేళ్ళకీ, నువ్వు భయపడే నలభైయేళ్ళకీ మధ్యనున్న వ్యవధిలో ఎప్పుడో ఒకప్పుడు పెళ్ళాడొచ్చు.

దానితోటి "బెల్లంకొట్టిన రాయిలా అలా కూర్చుంటారేమిటండీ" అన్నట్టు అమ్మ మొహంపెట్టి నాన్నగారికేసి చూసింది. నాన్నగారిది గమనించి పుస్తకం మూసేసి "శోభా! బి. యే చదువుతున్నావన్న మాటేకాని కన్నతల్లితో ఎలా మాట్లాడాలో నీకు తెలీదు. నవమాసాలు మోసి......"



డాలు ధరించిన యోధుడు
(ప్రసిద్ధ శిల్పకారుడు హెన్రీ మూర్ శిల్పం)

# ★ తెగులు కుదిరింది ★

శో:- అదికాదు నాన్నా......

అప్పటికప్పుడే తన విధ్యుక్తధర్మాన్ని నెరవేర్చేసినట్లు మళ్ళీ పుస్తకంలోకి తల దూర్చేశారు నాన్నగారు. అమ్మ నావైపు తిరగటంతోటే శోభకూడా నావైపు తిరిగింది. తక్షణం పేపరు పైకెత్తేశాను.

శో:- పోనీ నువ్వు చెప్పు అన్నయ్యా... ఇప్పుడు నా పెళ్ళికేం తొందరొచ్చింది? నా చదువు పూర్తవకుండా ఈ నిర్బంధం ఏమిటీ? ఇప్పుడు నీ చదువు మానెయ్యమంటే నీ కెలాగుంటుంది?

అ:- అన్నయ్య చదువుకుంటాడు. ఉద్యోగం చేస్తాడు. నువ్వుకూడా ఉద్యోగం చేస్తావా?

శో: అవసరమైతే చేస్తాను. లేదా చదువుకోటంలో తప్పేముందీ?

నిజానికి నాకిలాంటివాదనంటే కిట్టదు. పైకంటే కోపమొస్తుంది కాని, నూటికి తొంభయిమంది ఆడాళ్లు ఈ రోజుల్లో డబ్బుంది కనక, మా శోభలాగ ఈ కాలేజీ వాతావరణం, ఈ స్నేహితులూ, ఈ సరదాలు విడిచిపెట్టలేక సాధ్యమైనంతవరకూ విద్యార్థిదశను పొడిగించుకోవాలన్న ఉద్దేశ్యంతో చదువుకుంటున్న వాళ్ళే. వాళ్ళ లక్ష్యమల్లా సమాజంలో వాళ్లు చదువుకున్న నవనాగరిక నారీమణులుగా చలామణీ అవటమే. ఏ కొద్దిమందో స్వతంత్రజీవిత సాధనకోసం, మరికొందరు సహజమైన విద్యాభిలాష మూలంగా చదువుకుంటారు. నాకు తెలిసినంతవరకూ మా శోభ చివర రెండు తరగతుల్లోకీ రాదు. ఇంతకీ నేను మాత్రం నోరు విప్పలేదు.

అ:- చదవేస్తే వున్నమతీ పోయిందనీ!... కొన్నాళ్లు పోతే పెళ్ళే వద్దంటావను కుంటాను.

శో:- చదివి మతి పోగొట్టుకోకముందే పెళ్ళాడేే పూచీ నాది.. అమ్మా! కాలాన్ని పట్టి మనుషులు పద్ధతులూ, కట్టుబాట్లూ మార్చుకోవాలి. వెనకటిరోజుల్లాగే ముందు రోజులూ వుంటాయనుకోను. నా పెళ్ళి గురించి నువ్వేమీ బెంగెట్టుకోవద్దు. పెళ్ళి చేసుకుంటాను. అది నా యిష్టమొచ్చినప్పుడు నా కిష్టమైనవాణ్ణి. మానవజన్మెత్తినందుకు మొగాడు భార్యనెన్నుకోవడం, ఆడది భర్తనెన్నుకోవడం కనీసస్వతంత్ర మనగట మన్నమాట

'నీకు స్వతంత్రమిస్తే...దిలీప్‌కుమార్‌నో దేవానంద్‌నో...' అనేద్దామనుకున్నాను కాని మళ్లీమాటలుమింగేశాను. ఈ రోజుల్లో ప్రతి చదువుకున్న ఆడదానికీ ఉపన్యాస ధోరణిలో మాట్లాడటం పరిపాటైపోయింది. ఎందుకూ! ఆ మధ్య గోదావరి వరదలసందర్భంలో వీళ్ళ కాలేజి సెక్రటరీట ప్రతిభాదేవి చందాకోసం నాన్నగారిదగ్గిర కొచ్చిన రోజున-అదృష్టవశాత్తూ పడకకుర్చీలోకూర్చున్నాను కనక పరిపోయింది. అదేమిటో వినేమనిషి ఒక్కడే అయినా నిండుసభలో లాగ ఒళ్ళు తెలియని ఆవేశంలో, దారుణ దృశ్యాలు కళ్లకి కట్టినట్టు వర్ణిస్తూ, పెద్ద ఉపన్యాసం. చివరకి చెక్కుమీద సంతకం పెడుతూంటే నాన్నగారి చెయ్యి వణకడం కళ్ళారా చూశాను.

ధోరణి కొంచెం తీవ్రంగా వుందని లాగుంది నాన్నగారు కలగజేసుకున్నారు.

నా: అదికాదు శోభా. కామేశం ఈ మధ్య హైదరాబాద్ వెళ్ళాడట. మళ్ళీ తిరిగి వెళ్లిపోతూ ఎల్లుండి యిక్కడ దిగుతానని రాశాడు. మొన్న మీఅత్తయ్యరాసినవుత్తరం బట్టి ఈ సారి వీడు దిగటంచూస్తే....

అ:- పెళ్లిచూపుల కొస్తున్నాడన్నమాట.

శో:- సరే వద్దంటేమాత్రం మానాడు కనకనా...రానీ.

కామేశం మా మేనత్తకొడుకు. కామేశం తండ్రి స్వతహాగా ఆస్తిపరుడు. దాన్ని కాస్తోకూస్తో వృద్ధిచేసి కామేశానికి పదో యేడు రాకుండానే పరమపదించాడు. ఒక్కడే సంతానం అవటంవల్ల మా అత్తయ్య వీణ్ణి ఎంతో గారాంగా పెంచింది. దానా దీనా వాడికి జ్ఞానమొచ్చింది మొదలు (అసలు జ్ఞానం రాలేదని మా నాన్నగారి అభిప్రాయం) ఇంతవరకూ ఫెలవకుండా ఒకక్లాసూ ప్యాసవలేదు. నేనూ వాడూ ఒకేయీడువాళ్ళం. అంటే శోభకంటే నాలుగేళ్ళు పెద్ద. శోభ బి. యే. మొదటేడు చదువుతోంది. కామేశం ఇంటర్ రెండో యేడు రెండేళ్ళనుంచి చదువుతున్నాడు.

అ: ఎంత అప్రతిష్ఠ! మనం వాళ్ళ కాళ్ళావేళ్ళాపడి సంబంధం నిశ్చయించుకోవల్సింది. వాళ్ళంత వాళ్లొచ్చి అడుగుతే మనమిలా బిగుసుకుపోవడమా!

నా: శోభా...నువ్వు అమ్మ చెప్పే విషయాలు జాగ్రత్తగావిని ఆలోచించి నిశ్చయించుకుంటే, మనం అటోయిటో నిర్ధారణ చేసుకుని, అత్తయ్యకి రాసేస్తే మన బాధ్యత తీరిపోతుంది.

అ: అటో యిటో ఏమిటండీ!... మొదట్నుంచీ మీ కిష్టంలేదీ సంబంధం మనకి కావాల్సిన దగ్గిరసంబంధం. ఒకటికి పదిసార్లు నచ్చచెప్పవల్సింది పోయింది.... పైగా అక్కర్లేదని చెప్పేసే బాధ్యతతీరిపోతుందని బోధిస్తున్నారు! ఇంకేమనుకోనూ!

నా: అయితే దాన్నాలోచించుకోనివ్వవా ఏమిటి? దగ్గిరసంబంధం దగ్గిరసంబంధమని దండకం చదువుతావు. మా అక్కయ్య కొడుకు నాకు దగ్గిరో దూరమో నువ్వు చెప్పాలా? అదీ చదువుకుందీ....

అ:— అదుగో ఆ చదువే కొంప ముంచింది. ఆ ఇంటర్మీడియట్‌తోనైనా దాని చదువు ఆపేసి పెళ్ళిచేస్తే బాగుండేదే; ఇప్పుడింతకీ అతగాడో క్లాసు తక్కువలో వున్నాడనేకదా ఇంత పెంకితనం.

శో:- ఇంత పెంకితనంగా వున్న నన్ను పెళ్ళాడిమాత్రం ఏం సుఖపడతాడే బావ?

అ:- సరే ఇది మామూలు పాటే. ఈ యింట్లో ఒకప్పుడుమాత్రం నా మాట చెల్లిందికనకనా.

అమ్మనుచూస్తే జాలేసింది. "నా పెళ్ళి విషయంలో నీ మాట చెల్లిస్తానమ్మా. నీ యిష్టమొచ్చిన పిల్లని నేను పెళ్ళాడతాను" అందామనుకుని, మళ్ళీ చటుక్కున మా మేనమామకూతురుమాట జ్ఞాపకమొచ్చి నోరు మూసుకున్నాను. అసలు నిజం చెప్పాలంటే నాన్నగారికికూడా యీ సంబంధం యిష్టం లేదు. దానికి కారణాలు ఒకటి చదువు.... రెండు పెద్ద అంతస్తులో వున్న సంబంధం ఏదైనా చెయ్యాలనీ, కామేశానికిచ్చి పెళ్ళిచేస్తే, ఆస్తి చూసి వితంతువయిన అప్పగారితో వియ్యమందేడని లోకులనుకుంటారన్న అభిమానం...మాకు ఎవరి దగ్గిరా భయభక్తులులేకుండా పెరిగిన కామేశం రేపొద్దున్న ఎలా తయారవుతాడోనన్న భయం.

*     *     *

బావ మెయిలు కొస్తాడని తెలుసుండీ కూడా స్టేషన్‌కి వెళ్ళలేదు. వెళ్ళమని ఇంట్లో ఎవర్నూ అనాలేదు. బావమాట తలుచుకుంటే గుండెల్లో దడగావుంది. వాడురాకపోయినా బాగుండుననిపించింది.

నా: ఏరా నీకు కాలేజీ టైం అవలేదూ?

నే: ఇవ్వాళ కాముడొస్తున్నాడని వెళ్లలేదు.

నా: ఓహో! మరి శోభా?

నే: వెళ్ళిందట.

ఇంతకీ నాన్నగారుకూడా ఆఫీసుకెళ్లే ప్రయత్నంలో వున్నట్టు లేరు. అమ్మ యీపాటికి వంటయిందని కబురంపేది. ఇవ్వాళ అదీలేదు. ఏమిటో యింట్లో అందరం జడ్డీ తీర్చుకోసం ఎదురుచూసే నేరస్తుల్లాగ కాముడికోసం ఎదురుచూస్తున్నామా అని.


తెలిక్షన సంజీవగూడు పంఢ్రపాడి వారి
అగత్యమైన కుటుంబ ఔషధములు
కాస్‌మస్ కస్తూరి మాత్రలు...సీసా 0-6-0
కర్‌జక్ గోరోజన మాత్రలు... 0-8-0
బాలక్స్ విరేచనమగుటకు మాత్రలు... 0-6-0
మా మందుల పూర్తి జాబితాకు వ్రాయుడు
యునైటెడ్ కన్సర్న్, బందరు వీధి, మద్రాసు-1. విజయవాడ.

# ★ తెగులు కుదిరింది ★

సించింది. కాముడు నాలుగు సంవత్సరాల తర్వాత వస్తున్నాడు. ఈ పాటికి ఎంత మారి పోయి వుంటాడో! ఇదివరకు వాడు మా యింటికి వొచ్చినప్పుడల్లా వాడూ శోభకీ ఏదో వొకటి పట్టుకొచ్చేవాడు. ఈసారి ఏం పట్టు కొస్తాడో. తన్ను పెళ్ళాడటం శోభకి యిష్టం లేదని తెలుస్తే ఎంత చిన్నబుచ్చు కుంటాడో. తర్వాత బావకి ఎలాగ నా మొహం చూపెట్టడం!...ఇలా ఆలోచిస్తూ కూర్చున్నాను.

అప్పుడే కింద వంటింట్లో బావగొంతు వినబడింది. రిక్షావాడూ, వంకన్నా కలిసి ఒక పెద్ద ట్రంకుపెట్టె, బెడ్డింగూ మేడ మీదికి మోసుకొచ్చి హాల్లో పడేశారు. కుర్చీ లోంచి లేద్దామా, మానేద్దామా అని తటపటా యిస్తూంటే రెండు అంగల్లో మేడమెట్లెక్కేసి వచ్చి "ఓరి! సేవనుకోస్తావనుకుంటే ఇక్కడె కూర్చుని పారాలు వల్లిస్తున్నావ్రా!" అంటూ భుజంమీద చరిచాడు.

"వచ్చె... కొద్దిగా..." అనబోతున్నాను.

కా: ఏం మామయ్యా...పొలం అప్ప చెబుతేనేగాని బయటకెళ్ళొద్దన్నావా ఏమిటి వీణ్ణి...ఇంత దిక్కుగా చదువుతున్నాడు.

నా: ఆఁ...ఏరా కాముడూ అమ్మ కులాసాగా వుందా?


కా: ఉంది కాని మీ మీద చాలా కోపంగా వుంది. నువ్వూ అత్తయ్యా అటు రావటం మానేసేరు, సరికదా కుర్రాళ్ళని కూడా పంపించనందుకు చాలా కోపంగా వుందని చెప్పమంది.

నా: వాళ్ళూ వొద్దామనుకుంటూనే వున్నారు. ఎప్పటికప్పుడే ఏవో చదువులూ, పరీక్షలూ...పోనీ నువ్వు రావటానికేంరా?

కా: ఏటికొకసారి పరీక్షలకెళ్ళేవాళ్ళకే తీరుబడిలేదు. కాని సెప్టెంబరూ మార్చి— రెండుసార్లు వెళ్ళాలికదా, నాకు తీరుబడి వుంటుందా మామయ్యా!

"నీకు ప్యాసయ్యేరాలన్న పట్టింపు లేదుగా" అంది శోభ కాఫీగ్లాసు లందిస్తూ

"అబ్బో! పిట్ట కూతపట్టిందే! మామయ్యా ఇంక లాభంలేదు. దీనికి త్వరగా పెళ్ళి చేసెయ్యాలి."

నారసింహ లేహ్యము

బంగారంతో చేరినది మేహము

నీరసము, నిస్సత్తువ వగైరా హరించి

బలము పుష్టి కల్గించును 20తు

డబ్బీ రూ. 3-4-0 పోస్టేజి అ 15

వి. సి. ఏ. అండ్ కో, (ఆయుర్వేద సమాజం)

పెరిదేపి, (పోష్టు) — నెల్లూరుజిల్లా


నేనూ నాన్నగారూ బలవంతంగా చిరు నవ్వు మొహం పెట్టేం. శోభ గెంతాకులు వెనక్కి సింది.

కా: మరి శోభా...యివ్వాళ నీకు బడి లేదూ?

శో: ఇంకా నీకు పాతలవాటు పోలేదు.

కా: ఓ...తూనాబొడ్డు...కాలేజ్.

శో: లేదు. నువ్వొచ్చేవని శెలవిచ్చేరు.

కా: ఆఁ... అనుకున్నానుసుమీ... మామయ్య ఆఫీసుకుకూడా శెలవేమో.

నా: సరేకాని...ఇన్నాళ్ళూ హైదరాబాద్‌లో ఏం చేస్తున్నావురా? అప్పుడెనగా వెళ్ళినవాడివి.

బావ ఫెల్ట్‌హేట్ చేతులో తిప్పుతూ నేరాన్ని ఒప్పుకునే ధోరణిలో అన్నాడు: "క్రికెట్ మేచ్ అయిపోగానే తిరిగొచ్చేద్దామనుకున్నాం. అక్కడనుంచి మా స్నేహితులందరూ అజంతా, ఎల్లోరాలు వెళ్లేలన్నారు. అవన్నీ తిరిగివచ్చేటప్పటికి నెహ్రూమీటింగన్నారు సరే అయిన ఆలస్యం ఎలాగాఅయింది. నెహ్రూను చూసి నట్టూ వుంటుంది, విశాలాంధ్ర సంగతి తేల్చుకున్నట్టూ వుంటుందని ఆగిపోయాం.

శో: అయితే నెహ్రూను కలుసుకు మాట్లాడేవన్నమాట.

కా. ఆఁ...నాకంత తీరుబడేది? నెహ్రూ బోయేటప్పుడు మాత్రం జేజేలు చెయ్యాలనుకున్నాను. నెహ్రూకూడా సరేనన్నట్లు చెయ్యూపేడు. అంతే తిరిగొచ్చేశాను

శో: అబ్బా! అంతమందిలో నెహ్రూ నిన్నానవాలుకట్టేడేం!

"అంతమందిజనంలో వుండే ఖర్మేమిటి. ప్రత్యేకంగా ఏ చెట్టో, ఎలక్ట్రిక్ స్తంభమో ఎక్కి వుంటాడు" అన్నాను బావ ఫెల్ట్‌హేట్ లాక్కుని బావ నెత్తిమీదే పెడుతూ.

* * *

అన్నం వడ్డిస్తూ అమ్మ "కామేశం... ఇప్పుడు నువ్వు హైద్రాబాదు ఎందుకు వెళ్ళేవో చెప్పేవుకావు" అంది

కా. క్రికెట్ మేచ్ చూడటానికత్తయ్యా

శో: ఉత్తదమ్మ...అసలుసంగతి బావ పరీక్ష పేపర్లు ఆ ప్రాంతాల కెళ్ళేయట.

అమ్మ శోభకేసి చురచుర చూసింది అమ్మ కళ్ళు తప్పించుకుంటూ "పడితే ఒకటి రెండూ పడతాయి. అలాగ ఒకటి రెండూ పేపర్లు పాసుచెయ్యటంవల్ల బావ పరీక్ష ఎప్పుడూ పోలేదు" అన్నాను

కా:- ఒరెయి అందరూ మీలాగే పరీక్షలు ప్యాసయితే ఈ యూనివర్సిటీలకెంత ఇబ్బందికి నాలాంటివాళ్ళిలా విద్యాదానం చెయ్యబట్టే ఈ నాడు విశాలాంధ్రలో మూడు యూనివర్సిటీలున్నాయి.

నా:- అడగటం మరిచిపోయాను. ఎలా రాశావురా మొన్న సెప్టెంబరులో?

కా:- నా లోటులేదు మామయ్యా... ఇంక ప్యాసవడమంటావా ... మొన్న సిద్ధాంతిగారు అమ్మతో అంటుంటే విన్నాను. నాకు వచ్చేయేటితోకాని ఏలి నాటిశని వదలదుట. అంచేత...

శో:- మళ్ళీ మార్చిలోకాని మోక్షం లేదంటావు.

కా:- అంతా కనిపించక పోతే శోభా శెలవుల్లో వొచ్చి నాకు ట్యూషన్ చెప్ప కూడదూ?

శో:- చెబుతేమాత్రం బావా నీ జాతకం మార్చగలనా! నన్ను చూసి నీ ఏలినాటి శని వెనక్కి పడతాడా?

కా: చెప్పలేం. 'స్త్రీబుద్ధి ప్రళయాంతకః' అన్నారు. సూర్యచంద్రాగుల్ని నిలబెట్టేసి గతులు తప్పించిన ఆడాళ్ళుకూడా వున్నారు పురాణాల్లో. ఏమో నీ ఆగ్రహానికి భయపడి ఆ శనిగ్రహం కొంచెం అనుగ్రహిస్తాడేమో.

"గాని వాడుకేంగాని కామేశం... అయితే... ఇంటరెప్పుడవగానే బియ్యే చదువుతావా, ఇంకా ఏదైనా పెద్ద చదువులో ప్రవేశిస్తావా?" అంది అమ్మ అమాయకంగా.

'ఉట్టి కెగరలేనమ్మ...' సామెత జ్ఞాపకమొచ్చింది లాగుంది, నాన్నగారు ముసిముసి నవ్వు నవ్వుతున్నారు

కా ఇంక నావల్లమూ లేదత్తయ్యా. చదువుకు నేనంటే యిష్టంలేనప్పుడు దాన్ని మాత్రం బలవంతం చెయ్యడ మెందుకూ? అంచేత చదువాపేసి వ్యాపారమూ, వ్యవసాయమూ అని ఆలోచిస్తున్నాను.

నా: నీ కదే మంచిదిరా. హాయిగా భూములున్నవాడివి. వ్యవసాయం చూసుకుంటే

అ:- చాలెండి. శోభకి కాబోయే మొగుడు...

శోభమీదా, నాన్నగారిమీదా కసి తీర్చుకోటానికే ఈ సాహసం చేసిందో మరి బావని చూసి మురిసిపోయి ఇలా అందో అర్థంకాలేదు. అమ్మకేసి ఒక్కసారి తీక్షణంగా చూసి నాన్నగారు విస్తట్లో కూర ముక్క నొకదాన్నొక్కదాన్నొక్కగు పట్టుదలవుగా. కళ్ళు చికిలిస్తూ నేను ముందికెళ్ళనుకోవడం తెలుసుకున్నాను

చివరకి బావే అమ్మమాటకి అడ్డం వొచ్చేడు. "నేను పెళ్ళాడటమేమిటి అత్తయ్యా! దానికి పెద్ద చదువు చదివిన వాణ్ణీ, పెద్ద హోదాలో ఉద్యోగం చెయ్యటానికవకాశం వున్నవాణ్ణీ చూసి

విధ్యార్థి ... మరేం భయపడకు శోభా. అన్నం తిను. నేను నిన్ను పెళ్ళాడనులే" అన్నాడు బావ

"మేనత్త మేనమామబిడ్డలూ పెళ్ళాడతారనుకోవడంలో తప్పేముందీ అన్న వుద్దేశ్యంలో మీ అత్తయ్యంది. ఇందులో బలవంతం చెయ్యంకదా. అంచేత అదీ భయపడక్కర్లేదు, నువ్వూ భయపడక్కర్లేదు" అన్నారు నాన్నగారు సమయస్ఫూర్తిగా.

* * *

నాన్నగారు గదిలో కూర్చున్నారు. హాల్లో అమ్మ, శోభా సోఫాలో కూర్చున్నారు. నేనూ, బావ తివాసీమీద బాతపెట్టెముందర చతికిలపడ్డాం. శోభలో పొద్దుటినుంచీవున్న వుత్సాహం లేదు. పరధ్యానంగా వుంది. అమ్మ తాంబూలం వేసుకుంటూ రెట్టించిన వుత్సాహంతో బావకేసి చూస్తూవుంది. పెట్లోంచి బావ రెండు నిలువుటద్దాలు తీశాడు.

"ఇవెందుకురోయ్ ... మంగలిషాపు కొని పెడతున్నావా యేమిటి!... ఇందాకా యేదో వ్యాపారం అన్నావుతే" అన్నాను.

"రేప్పొద్దున్న శోభ మాయింటికొస్తే నిలువుటద్దమైనా లేదని ఆక్షేపిస్తుందని కొన్నాను" అన్నాడు బావ.

అయితే రెండెందుకూ?" అమ్మడిగింది.

"పెద్దకాలువగట్టునున్న తోటలో కిందటేడు బంగాళా వేయించానుగా. అందులో ఒకటి, మాయింట్లో కొకటి."

తోటమాటవినగానే పూర్వపు స్మృతులన్నీ జ్ఞాపకమొచ్చాయి. చిన్నప్పుడు ఆ తోటలో, నేనూ శోభా, కాముడూ, ఆవూరి స్నేహితులూ కలిసి బువ్వాలాట, బొమ్మల పెళ్ళిళ్ళూ చేసుకునేవాళ్ళం. కొంచెం ఎదిగినతర్వాత అక్కడే కోతికొమ్మచ్చి, ఆకాట, ఆతర్వాత పేకాట... అలాగ ఆ తోట చిన్నప్పట్నుంచీ మాకో ఆప్తబంధువులాగ ఎంతో సన్నిహితమైపోయింది. అప్పుడే తోటచూసి నాలుగేళ్ళయింది. కిందటిసారి మేం వెళ్ళినప్పుడు నేనూ శోభా మొక్కలుపాతి వనమహోత్సవం చేశాం.

"ఒరేయి నేను నాటినమొక్కలు బతికేయా?" అడిగేను.

"సగం పైగా బతికేయి. శోభ పాతిన సంపెంగమొక్కలు రెండూ ఎదిగి ఇంచుమించు శోభ బుజాలదగ్గర కొస్తాయి." అన్నాడు శోభకేసి చూస్తూ.

పెట్లోంచి ఒక్కొక్కటే పైకితీసి నాకో టైపిన్ను, నాన్నగారికి ఆఫీసుకవర్లు చింపుకునేందుకు దంతంపిడిగలకత్తీ, శోభకో మొరాకో తోలు చేతిసంచి యిచ్చేడు. మిగిలినవన్నీ తను కొనుక్కున్న బట్టలూ ఫ్యాన్సీసామానులు.

"నీకూ మా అమ్మకీ ఏం తీసుకురావాలో అర్థంకాలేదత్తయ్యా" అన్నాడు అమ్మతో.

"మీరందరూ తెచ్చుకోవటంకంటే నాకొక్కవాల్సిందేముంది నాయనా" అంది అమ్మ బావ చిన్నబుచ్చుకోకుండా.

"నువ్వూ అమ్మా పురాణం చదువుకోటానికి పుస్తకాలుపెట్టుకునే వ్యాసపీటలు తెచ్చేను" అన్నాడు పెట్లోంచి ఒకటితీసి అందిస్తూ. అమ్మమొహం సంతోషంతో ఆ వ్యాసపీటంతయింది.

"ఒరేయి రామం, కాముణ్ణి చూసి బుద్ధితెచ్చుకోవాలిరా. అమ్మకో వ్యాసపీఠం తీసుకురావాలని నీకెప్పుడైనా తోచిందా" అంది అమ్మ నావైపుతిరిగి.

ఇంతలో నాన్నగారు డ్రెస్ వేసుకుని హాల్లోకివచ్చి "ఒరే కాముడూ, ఆఫీసుకెళ్ళొస్తాను. సాయంత్రం త్వరగా యింటికొచ్చెయ్యండి. ఊళ్ళో మంచి సినీమాలు కూడా ఏమీలేవు" అన్నారు.

"ఉన్నవాటిలో నే మంచి సినీమా చూసొస్తాం మామయ్యా" అన్నాడు కాముడు.

నాన్నగారు కిందికి వెళ్ళి కారు స్టార్ట్ చేసి మళ్ళీ ఏం జ్ఞాపకమొచ్చిందో నన్ను పిలిచారు. కిందికి వెళ్ళేను.

"నే నిన్నాళ్ళూ ఏదో సందిగ్ధంలో వున్నాను కాని...ఇంక ఆలోచించవల్సిందేమీ లేదు. శోభని కాముడికివ్వటం నాకిష్టం లేదు. చదువూ సంధ్యా లేదు సరికదా వాడికి షికార్లూ, షోకులూ, ఖర్చులూ ఎక్కువవుతున్నాయి వీడికిప్పుడు హైదరాబాదెందుకు? పైగా చదువుకూడా మానేసి యింక వ్యవసాయం మొదలెడతాట్ట. ఇంక శోభని బలవంతం చెయ్యడమంత అన్యాయం మరొకటిలేదు. భోజనాలదగ్గిర అమ్మధోరణి చూశావుకదా. ఆడాళ్ళ తెలివితక్కువ లలాగే వుంటాయి. నేనెందుకు చెబుతున్నానంటే... నేను యింట్లో లేకుండా చూసి అమ్మ దానికి నూరిపొయ్యకుండా చూడు. అసలు దాని పెళ్ళి విషయం ఎత్తడానికి వీల్లేదు. తెలిసిందా. నిన్నందుకే పిలిచాను."

నేను తిరిగి మేడెక్కి హాల్లో కెళ్ళేటప్పటికి బావ గొంతు వినబడుతోంది.

బా: అది కాదత్తయ్యా...మొన్న అమ్మ వుత్తరంలో కూడా రాసిందట కాదూ.

అ: రాసింది నాయనా. నువ్వందుకే వస్తున్నావనికూడా తెలుసు. ఇంతకీ నా యిష్టమేముందీ?

నాకు పైప్రాణాలు పైకిపోయాయి. అనుకున్నంత ప్రమాదం జరిగింది. అమ్మ నోటికి హద్దూపద్దూ లేదు. పాపం! శోభ దెబ్బతిన్న పావురంలాగ బిత్తరపోయి నాకేసి చూస్తోంది.

బా: మరయితే ఆలస్యమెందుకూ...రేపు పిళ్ళిద్దర్నీ నా కూడా తీసుకుపోతాను. పది రోజులుండొస్తారు.


కాస్త ప్రాణం కుదుటపడింది. దానితో ఎందుకయినా మంచిదని అమ్మకి కాఫీ ఫలహారాల సంగతి జ్ఞాపకంచేసి కిందకి పంపించేశాను. తర్వాత బావ తను హైదరాబాద్ లోనూ అజంతా ఎల్లోరాల్లోనూ తీసిన ఫొటోలు చూపెట్టడంలో నా ఆవేదన కొంత ఉపశమించింది.

* * *

సాయంత్రం నేనూ బావా వరండామీద


ఆత్మరక్షణకు అనమానమైన ఆయుధము

గుండ్లుగల విరగని 1956 నమూనా చేతుపాకి.




ఇది నాటకాలకు, సినిమాలకు అడవిలో తిరిగేవారికి దొంగలను భయపెట్టటానికి ఉపయోగమైనది. ఆత్మరక్షణకు చాలామంచిది. దీని శబ్దం అసలు తుపాకి లాంటిది. ఇది మా వద్దనే లభించును. ధరలు: నెం. 555 రు. 7-12; స్పెషల్ నెం. 666 రు. 9-8; 25 గుండ్లు ఉచితం: ప్రతి 50 గుండ్లు రు. 2/- బెల్టు రు. 8-8; దీనికి రుద్దేనూనె సీసా రు. 1-4; కార్ట్రిడ్జి స్టాకు కలదు. నేడే వ్రాయండి. పోస్టేజి రు. 2/- ముందుగా సొమ్ముపంపిన పోస్టేజి లేదు.

AMERICAN TRADING AGENCY
Near Atchison Park, AMRITSAR - 134.

# ★ తెగులు కుదిరింది ★

కూర్చుని బాతాఖానీ కొడుతున్నాం. హాల్లో శోభ వయొలిన్ వాయించుకుంటుంది.

"పాటే అనుకున్నాను. వయొలిన్‌కూడా బాగా వాయిస్తుందిరా" అన్నాడు బావ. నేను మాట్లాడలేదు.

"నిజంగా శోభలాంటి చెల్లెలు నాకూడా వుంటే బాగుండు ననిపిస్తుంది."

బావ ధోరణి ఎలా మార్చాలా అని ఆలోచిస్తున్నాను.

"ఏరా శోభకి పెళ్ళిసంబంధా లేమీ చూట్టంలేదూ మామయ్య?"

"లేదు" అన్నాను సమాధానం తప్పదంగును విచారిస్తూ.




ఉజ్జ్వల యౌవనం
ఆమె రూపంలోను
శక్త్యుత్సాహాలలోను
తొణికిసలాడుతున్నది
దీనికంతాకారణం ఆమె సేవిస్తున్న

బైల్ బీన్స్

(విరేచన కారిణి కూడా)

అసలైన బైల్ బీన్స్‌ను వైద్యులు ఆమోదించియున్నారు, ఇవి జగద్విఖ్యాతమైనవి. మీ ఆరోగ్యానికి రూపసౌందర్యానికి హానికరమైన మాలిన్యాలను అన్నిటినీ శరీరంలోనుంచి బైల్ బీన్స్ పూర్తిగా తొలిగిస్తాయి. బైల్ బీన్స్ కేవలం విరేచన సాధనం మాత్రమేకాదు. ఎందుకంటే అవి అజీర్ణాన్ని యకృత్తు సంబంధమైన మాంద్యాన్ని పోగొట్టుతాయి. మీకు అతోధికంగా సౌకుమార్యం, లావణ్యం, ఉజ్జ్వల యౌవనం, శక్త్యుత్సాహాలు చేకూర్చగల గొప్ప శాలు బైల్ బీన్స్‌లో అదనంగా ఉన్నాయి. ఇప్పుడే నియమంగా బైల్ బీన్స్‌ను సేవించడం ప్రారంభించి వర్లరి మెప్పును పొందుతూ ఉండండి.



మీరు పొందినవి అసలైన

బైల్ బీన్స్

అవునోకాదో జాగ్రత్తగా పరిశీలించాలి
మందులమ్మేవారి అందరివద్దా లభిస్తాయి.

కంపెని, పాఠ్యూ బొక్స్ మద్రాసు.


"భోజనాలదగ్గిర అత్తయ్య మాటలు జ్ఞాపకమున్నాయిరా? మా అమ్మా అత్తయ్యా పాతకాలపు మనుషులు. మొన్న నేదో వుత్తరం రాసిందట, శోభని నాకిచ్చి పెళ్ళి చెయ్యమని చెప్పి. తరవాత ఆవిషయం నాకు చెప్పింది. నేను అమ్మని కేకలేశాను. నేను శోభని పెళ్ళాడితే నేమనం మేనత్త మేనమామ బిడ్డలంరా? నే నసలు అందుకే పరిగెత్తుకొచ్చేను. శోభని పెళ్ళాడాలన్న ఉద్దేశ్యంకాని, అంత స్వార్థంకాని నాకు లేదు. శోభమీద నీ కెంత ప్రేముందో నాకూ అంత వుంది. దానికి మంచి మొగుణ్ణి వెతికి తీసుకొచ్చి పెళ్ళి చెయ్యాలని మీకంటే నాకు రెట్టింపు ఉత్సాహముంది."

ఆ మాటల్లోవున్న అభిమానం, స్వార్థ రాహిత్యం తెలుచుకుంటే, నేనే శోభ నయితే బావని తప్పకుండా పెళ్ళాడేవాణ్ణనిపించింది.

"మే మెవళ్ళం శోభ పెళ్ళివిషయం యింకా ఆలోచించటం లేదురా. ఇంతకీ శోభయిష్టం."

"శోభయిష్టమేమిట్రా... దాని యిష్టం అని వంకపెట్టి 'ఏదో కట్నం అక్కర్లేని సంబంధంకదా అని చవగ్గా నాకిచ్చి పెళ్ళి చేద్దామని చూస్తున్నారా ఏమిట్రా మీ రందరూ?"

"అదికాదురా ఇప్పుడు శోభ పెళ్లి కేం తొందర..."

"అనే అది అంటుంది. అలా అని మీ రూరుకుంటారా! ఒకేయి దానికితగ్గ సంబంధము చూడండి. ఎంత కట్నమయినా సరే. మీరివ్వలేకపోతే నే నిస్తాను. అంతే కాని..."

"ఇంతకీ, బావా ఏమిటిసంగతి నీకేపైనా పెద్దకట్నాలతో సంబంధాలొస్తున్నాయా ఏమిట్రా" అన్నాను నిజంగా సందేహం కలిగి.

"ఛా, ఇంకాలేదురా. మాఅమ్మ అందరితోటీ మేనరికంవుందని చెప్పేసింది. ఆ వంకని ఆపోరు కొంతతగ్గింది. ఇంక కట్నం ఆశ అన్నావా... నాకు కట్నం పుచ్చుకునే టంతఖర్మం ఏం కాలిందిరా. ఉన్నది చాలదు కనకనా. ఇంతకీ పిల్ల నచ్చాలి కాని."

"పిల్ల నీకు నచ్చడం కష్టమే... ఒకవేళ నచ్చినా ఆపిల్లకి నువ్వునచ్చాలికదా... అది మరీ కష్టం."

"అంచేత మామయ్యతోటి మా అమ్మ తెలివితక్కువగా రాసిన వుత్తరం...." శోభ హాల్లో వయొలిన్ ఆపేసి ఎంతసేపయిందో తెలియదు. ఊరుకున్న బావ తెల్లబోయి నాకేసి ఊరుకోమని సౌజ్ఞచేసి "ఆరవ్వస్తుంది, ఇంక మనం నెమ్మదిగా బయలుదేరొమ్మురా" అన్నాడు బావని లేవదీస్తూ.

*     *     *

బావ పొద్దున్నే వెళ్ళిపోయేడు. నేను హాల్లో కూర్చుని బూట్ పాలిష్‌కి ఉపక్రమించేను. నాపక్కనే కూర్చుని అమ్మ నాన్నగారికి తమలపాకులు రాస్తోంది. నాన్నగారు ఆఫీసుగదిలో ఉత్తరాలు రాసుకుంటున్నారు. కాలేజీకి వెళ్ళే ప్రయత్నంలో శోభ లోపలిగదిలో పుస్తకాలు సద్దుకుంటోంది.

"కాముడి సంబంధం మనకక్కర్లేదని రాసెయ్యమ్మ నన్నుమాటేగా" అన్నారు నాన్నగారు గదిలోంచి.

"ఏమిటినాన్నా?" అంటూ వన్నెమారిన మొహంతో ప్రత్యక్షమయింది శోభ.

"అచ్చే... అక్కయ్యకి జవాబు రాయాలి కదా."

"రాసెయ్యనాన్నా శోభ కాముణ్ణితప్ప ఇంకెవ్వరినీ పెళ్ళాడదని" అంటూ అమ్మకేసి తిరిగి నవ్వింది.

"అలాగే రాస్తాయ్యండి తెగులు కుదురుతుంది" అంది అమ్మ తీక్షణంగా.

"తెగులు కుదిరింది కనకనే అలా రాయమన్నాను. ఇన్నాళ్లూ చదువుకున్నదాన్నన్న గర్వంతో బావని కాదన్నాను. బావ యిక్కడికొచ్చి నేను కొట్టుకుపోతున్న అజ్ఞానప్రవాహంలోంచి రక్షించాడు. చదువువల్ల నేను సంపాదించినవి అహంభావం, స్వార్థం చదువులో వెనకబడినా మానవాతీతమైన త్యాగం, ఔదార్యము బావలో వున్నాయి సహజమైన బంధుప్రేమ, నిష్కామమైన అనురాగం, నిర్మలమైన మనస్సు, నిరంతరమైన...."

నాకు శోభ ఉపన్యాసధోరణి కొత్త కాదు. అమ్మ మొహంలోకి చూశాను సంతోషంతో వీరవిప్రపత్నం అంతయింది. నాన్నగారిచేతులో పెన్నులుంది కింద పడి చెప్పాడయింది. నేను నెమ్మదిగా చల్లగా దిగేను. ఇంకా శోభ ఉపన్యాసం వినబడుతూనే వుంది. ★


## మంచీ - చెడూ

వెల 2-0-0

పోస్టుఖర్చు ప్రత్యేకం

ఆంధ్రగ్రంథమాల,

మద్రాసు-1.